## దాల్ ఉత్పాదన్ అభియాన్ ప్రాజెక్టులో ఏపీని చేర్చలేదన్నది వాస్తవమేనా?



**నెల్లూరు రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంగళవారం లోక్ సభలో భారత్ దాల్ ఉత్పదాన్ స్వావలంబన్ అభియాన్ పథకం పై పలు ప్రశ్నలు వేశారు. పథకం యొక్క లక్ష్యాలు తెలియజేయాలన్నారు. అలాగే ఈ పథకం దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి, బఫర్ నిబంధనలకు అనుగుణంగా పప్పుధాన్యాల ఉత్పత్తిలో మన దేశాన్ని స్వయం సమృద్ధి చెందటానికి ఎంతకాలం పడుతుందని ప్రశ్నించారు. అలాగే దాల్ ఉత్పాదన్ అభియాన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చేర్చలేదనేది వాస్తవమేనా అని ఆరా తీశారు. లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం రైతులకు అందించే ప్రోత్సాహకాల వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమశాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ సమాధానమిచ్చారు. వినియోగదారుల వ్యవహారాల విభాగం వినియోగదారులకు సరసమైన ధరలకు పప్పుధాన్యాలను అందుబాటులో ఉంచడానికి జులై 2023లో భారత్ దాల్ బ్రాండ్ పేరుతో సబ్సీడీ చనా దాల్ విక్రయాన్ని ప్రారంభించిందన్నారు. అలాగే ఈ పథకంలో వినియోగదారుల కోసం మూంగ్ దాల్, మూంగ్ సాబుట్, మసూర్ దాల్ విక్రయాలను కూడా ప్రారంభించినట్లు వివరించారు. పప్పు దినుసుల్లో స్వయం సమృద్ధిని సాధించడానికి, అలాగే సాగు పరంగా రైతులను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాల రైతుల నుంచి 100 శాతం నాణ్యత గల స్టాకును కనీస మద్దతు వద్ద కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

## పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టండి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ పార్థసారథి నగర్‌లో సుమారు 10 లక్షల రూపాయిలు నిధులతో సిసి రోడ్డు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అందరూ భాగస్వామ్యంతో పారిశుద్ధ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. రామ్మూర్తి నగర్ అభివృద్ధి కమిటీ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అన్ని ఏరియాలకు ఆదర్శం నిలవాలని తెలిపారు. ఇక్కడ మంచి నీటి సమస్యల దగ్గర నుంచి అన్ని సమస్యలను కూడా అతి త్వరలో పరిష్కరిస్తామని రూరల్ ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు దత్తాత్రేయ, ఊటుకూరు లక్ష్మయ్య, పంట్రంగి అజయ్, ఊటుకూరు ముద్దు కృష్ణ, చిన్నారెడ్డి, సుధాకర్ రెడ్డి, ఉప్పాల్లా వెంకటేశ్వర్లు, గంజి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కామాక్షితాయి సన్నిధిలో కాత్యాయని వ్రతం



**బుచ్చి ఆగస్టు 6 ప్రభాతవార్త :** శ్రావణమాసం మొదటి మంగళ వారం సందర్భంగా జొన్నవాడ శ్రీ కామాక్షితాయి సన్నిధిలో అత్యంత భక్తి శ్రద్దల నడుమ కాత్యాయని వ్రతాన్ని నిర్వహించారు. అమ్మవారిని స్వర్ణాభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. దేవస్థాన అలంకార మండపం వద్ద ముత్తైదువులు మహిళలు సౌభాగ్యం కొరకు ఆయురారోగ్యం కొరకు కాత్యాయని వ్రతం చేయుట వచన వచ్చు ఫలితాలు గురించి భక్తులకు వివరించారు. గణపతి పూజ, కలశపూజ, కాత్యాయనివ్రతం ప్రారంభించి అనంతరం వ్రతకథ వినిపించారు. పాల్గొన్న మహిళలకు అమ్మవారి పాకెట్‌పోటో, రవిక,పసుపు, కుంకుమ, చిత్రాన్నం, గాజులు అమ్మవారి ప్రసాదంగా పంపిణి చేశారు.

## పోలాలకి బోల్తాపడ్డ ట్యాంకర్ : స్తంబించిన ట్రాఫిక్



**బుచ్చి ఆగస్టు 6 ప్రభాతవార్త :** బుచ్చి రెడ్డిపాళెం ముంబాయి రహదారిలో ఆర్‌ఆర్ నగరవద్ద ట్యాంకర్ బోల్తా పడింది. సమాచారాం అందుకున్న పో లీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సంఘటనలో ఎవ్వరికి ఎటువంటి ప్రమాదం జర గలేదు. క్రేన్ల సహాయంతో ట్యాం కర్‌ను రోడ్డుపైకి తీసుకొని వచ్చారు.ఆ సమయంలో జాతీయ రహదారిపైన ట్రాపిక్ కొంత సేపు స్తంభించింది.

## కావలి ఎమ్మెల్యే కావ్యను కలిసిన

### టు టౌన్ ఎస్ఐ వి.వెంకటేశ్వర్లు



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ముసునూరులోని ఆయన నివాసంలో కావలి రెండవ పట్టణ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వి.వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కావ్యను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విధి నిర్వహణలో బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రజల ప్రశంసలు అందుకోవాలన్నారు. ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు.

## వైద్య సిబ్బందితో అడిషనల్ డియంహెచ్ఓ సమీక్ష



**వెపినాపి(రాపూరు), ఆగస్టు6ప్రభాతవార్త :** వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో మంగళవారం జిల్లా ఆదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారిడాక్టర్ ఖాధర్‌వలి సమీక్ష నిర్వహించారు. అశా డే సందర్భంగా నిర్వహించిన ఈ సమీక్షలో ఆయన పాల్గోనిజాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి లెప్రస్సీ సర్వే, అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్, జాతియ కీటక జనితవ్యాధుల నివారణ, యం.సి.హెచ్ సర్వీసులపై వారితో చర్చించి వాటి అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. తానంచర్ల గ్రామంలో జరుగుతున్న లెప్రసీ సర్వే, అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ పక్రియను పరిశీలించారు. ఈయన వెంట పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ప్రమీలా రాజకుమారి, డాక్టర్ సూర్యధర్మేంధ్ర, డిపియంఒ మోహన రావు, సూపర్‌వైజర్‌లింగమూర్తి, ఆరోగ్య కార్యకర్తలు, యంఎల్‌హెచ్‌పిలు, అశాలు వున్నారు.

## అక్రమ విద్యుత్ వాడకంపై విజిలెన్స్ దాడులు..56 కేసుల నమోదు

**నెల్లూరు, ఆగస్టు6ప్రభాతవార్త, వైద్యం :** జిల్లాలో అక్రమ విద్యుత్ వినియోగంపై మంగళవారం దాడులు నిర్వహించి 56 కేసులు నమోదు చేసినట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ జగదీష్, సుధాకర్‌లు తెలిపారు. అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న 56 కేసులకు సంబందించి రూ.2.5 లక్షల ఆపరాధ రుసుము విధించామన్నారు. కోడూరు, వెంకటాచలం, కసుమూరిఉ, బాలయాపల్లి గ్రామాలలో ఈ దాడులు నిర్వహించి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న మరియు ఆదనపు లోడ్ వాడుతున్న ఇళ్ళు, దుకాణాలపై కేసులు నమోదు చేసి ఈ ఆపరాధ రుసుము విధించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ దాడులలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బి.జగదీష్, డి.ఇ.ఇలు వెంకటరామి రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గోన్నారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మద్యం దుకాణంలో చోరీ

**నెల్లూరు క్రైం, ఆగస్టు 6, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకుతోట సమీపంలో ఉన్న ఓ ప్రభుత్వ మద్యం దుకాణంలో మంగళవారం చోరి జరిగింది. మంగళవారం ఉదయం దుకాణ సిబ్బంది షాపు వద్దకు రాగా ఇనుప గ్రిల్స్ పగలగొట్టి చోరీ చేసినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని నెల్లూరు రూరల్ పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ సిబ్బంది దొంగతనం జరిగిన తీరుతనులను పరిశీలించారు. క్లూస్ టీం వచ్చి వేలిముద్రం సేకరించారు. ఈ సంఘటనలో రూ. 3 లక్షలు 80 వేలు నగదు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. నెల్లూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వస్త్ర వ్యాపార రంగంలో కావలి మినీ ముంబాయిగా పేరు గడించింది !

### వైశ్య వ్యాపారస్తులకు ఎల్లవేళలా అండగా వుంటా !!

### కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** వస్త్ర వ్యాపార రంగంలో కావలి మినీ ముంబాయిగా గణతికెక్కిందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. వైశ్య వ్యాపారస్తులకు,వైశ్యులకు ఎల్లవేళలా అండగా వుంటానన్నారు. కావలి అరుణోదయ క్లాత్ మార్కెట్ 43వ వార్షికోత్సవ వేడుకలలో మంగళవారం ఎమ్మెల్యే కావ్య పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 43 సంవత్సరాల క్రితమే కావలి పట్టణ నడిబొడ్డున వస్త్ర వ్యాపారం కోసం కాంప్లెక్స్ నిర్మించి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యాపారులను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. అరుణోదయ వస్త్ర వ్యాపారస్తులు ఎమ్మెల్యే కావ్యకు ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువలతో సత్కరించారు. పూలబొకె అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నేతలు పోతుగంటి అలేఖ్య, చవల రామకృష్ణ, తటవర్తి రమేష్, తటవర్తి వాసు, బిజెపి నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, సి.వి.సి. సత్య ం, కుట్టుబోయిన బ్రహ్మానందం, మందా కిరణ్, అరుణో దయ మార్కెట్ బాధ్యులు అమరా వెంకటే శ్వర్లు, అమరా నాగేశ్వరరావు, చెన్నా సత్యనారాయ ణ, బృందావనం కాలనీ వాసులు శ్రీరాం మాల్యాద్రి, బచ్చు వీరాస్వామి, మోడరన్ స్టోర్స్ నరసింహారావు, వస్త్ర వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చలేని చేతగాని ప్రభుత్వం: కాకాణి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటీ కూడా నెరవేర్చే పరిస్థితుల్లో లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన పొదలకూరు రోడ్డు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నిన్న జరిగిన కలెక్టర్లు, ఎస్పిలతో చంద్రబాబు నిర్వహించిన కాన్ఫిరెన్స్‌లో పరోక్షంగా చెప్పారని ఆయన అన్నారు.కలెక్టర్ కాన్ఫిరెన్స్ మొక్కుబడిగా జరిగిందన్నారు. ఎన్నికల ముందు రెడ్ బుక్ ఎన్నికలయ్యాక కాస్త బ్లడ్ డైరీగా మారిందన్నారు. ఓటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హత్యలు, అనైతిక కార్యక్రమంలో టిడిపి నేతల ఆరితేరిపోయా రన్నారు. ఉచిత ఇసుకలో ఉచితం అనే పదం మాయం అయిపోయిందని అన్నారు. టిడిపి నేతలు ఇసుక దోపిడికి పాల్పదుతున్నారు. 14 లక్షల కోట్లు అప్పున్నా సరే హామీలన్నిటిని అమలు చేస్తానని ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పారు. చివరికి 7 లక్షల 48 వేల కోట్లు అప్పు ఉన్నట్లు తేలింది తెలిపారు. ఎమ్మెల్యేలు చేప్పినట్లే కలెక్టర్‌లు వినాలని చంద్రబాబు చెప్పడం సిగ్గు చేటు అన్నారు. జగన్ బొమ్మ ఉందని విద్యా దీవెన కిట్స్ కూడా పంపిణీ చేయ్యలేదని తెలిపారు. సంపద సృష్టిస్తానని ప్రజల సంపదను దోచుకుంటున్నాడన్నారు. జగన్‌ని విమ ర్శించడం సొంత డబ్బా కొట్టుకోవడం అలవాటుగా మారిపోయిందని చెప్పారు. ఎమ్మెల్యేలు కూడా శిలఫలకాన్ని కూల్చడం ఏపిలో ఇదే తొలిసారి, వైసిపి అధికారంలోకి వచ్చినవెంటనే కూలల్చిన వాటిని వారి చేత కట్టిస్తామన్నారు. దుందుడుకు చర్యలకు పాల్పడిన వారిని వదలం. ప్రభుత్వం రాగానే వారిపై చర్యలు తప్పవన్నారు.

## స్కూల్ బస్సులో పోగలు..పరుగులు తీసిన విద్యార్ధులు



**కలిగిరి, ఆగష్టు6ప్రభాతవార్త :** విద్యార్థులను స్కూలుకు తీసుకువెల్లే ఒక పాఠశాల బస్సులో మంగళ వారం పోగలు రావడంతో బస్సులోని విద్యార్థులు పరుగులు తీశారు. కలిగిరిలోని ఓ ప్రవేటు పాఠశాల బస్సు విద్యార్థులతో పాఠశాలకు వెలుతుండగా ఒక్కసారిగా బస్సులోనుండి పోగలు రావడంతో డ్రైవర్ వెంటనే బస్సును ఆపివేశాడు.దీంతో బస్సులో వున్న విద్యార్థులు,కేకలు వేస్తూ బస్సు దిగి పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం మరో బస్సును తీసుకువచ్చి విద్యార్థులను పాఠశాలకు తరలించారు. ఇది ఇలా వుండగా కలిగిరిలోని అనేక ప్రవేటు పాఠశాలల వాహనాలల వాహనాలలో విద్యార్థులకు సరైన సెక్యూరిటీ బస్సులలో కల్పించడం లేదని తల్లితండ్రుల ఆరోపణలు వున్నా యి.విద్యార్థులను గ్రామాల నుండి తీసుకువచ్చే సమయంలో కాని పాఠశాల నుండి గ్రామాలకు తీసు కువేల్లే సమయంలో కాని బస్సులో విద్యార్థులతో పాటు ప్రయాణికులను తీసుకురావడం,కలెక్షన్లు వసూలు చేయడం పరిపాటిగా మారిందని విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. వేలాది రూపాయిలు పెట్టి విద్యార్థులను పాఠశాల బస్సులలో పాఠశాలకు పంపుతుంటే బస్సు డ్రైవర్లు ప్రయాణికులను ఎక్కించుకుంటూ ప్రవేటు వాహనాల మాదిరిగా బస్సులను నడుపుతూ కలెక్షన్లు తీసుకుంటు న్నారని ఆరోపణలు కలిగిరిలో వున్నాయి. ఇంత జరుగుతున్నా పోలీసులు కాని, అధికారులు కాని పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, విద్యార్థులను కూడా పాఠశాలకు సరైన సమయంలో తీసుకురాకుండా ఏదో ఒక సమయంలో తీసుకురావడం ఎదో ఒక సమయంలో తీసుకపోతుండటంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖా అధికారులు,రవాణా శాఖా అధికారులు స్పందించి ఇలాంటి వాహనాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికబద్ధంగా చేపట్టండి : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 6,ప్రభాతవార్త :** నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రణాళికబద్ధంగా చేపట్టాలని శానిటేషన్ అధికారులు, సిబ్బందిని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు.నగర పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక గింధీ బొమ్మ వద్ద స్వతంత్ర పార్కును కమిషనర్ సందర్శించారు. పార్కు లోపల పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా క్రమంతప్పకుండా చర్యలు తీసుకోవాలని,స్వచ్ఛంగా ఉంచుకునేలా పార్కు సందర్శకులకు అవగాహన కల్పించాలని సూచించారు.నగరంలోని అన్ని పార్కులను స్వచ్ఛంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రామలింగాపురం అండర్ బ్రిడ్జి పరిసరాల్లోని సిల్ట్ మొత్తాన్ని పూర్తిగా తొలగించి రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.డ్రైనేజ్ సదుపాయాలు లేని ప్రాంతాల్లో నూతన డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.బార్కస్ సెంటర్లో సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన కాంక్రీట్ దిమ్మ వాహనాలకు ప్రమాదకరంగా ఉందని గుర్తించి,వెంటనే తొలగించాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు.అనంతరం స్థానిక పెద్ద బజారు లోని ఫ్రూట్స్ దుకాణాలను పరిశీలించిన కమిషనర్,పరిసర ప్రాంగణాలను స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. చెత్తసేకరణ వాహనాలకు క్రమంతప్పకుండా వాటర్ వాష్ చేయించాలని,చిన్నపాటి మరమ్మతులు నిర్లక్ష్యం చేయకుండా చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య రెడ్డి శానిటేషన్ అధికారులు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అధ్వానంగా అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహణ

### లోపభూయిష్టంగా అజమాయిషీ



**వలేటివారిపాలెం ఆగస్టు 6, ప్రభాతవార్త** కందుకూరు ప్రాజక్టులో తల్లిపిల్లల సంరక్షణ నిమిత్తంకే ంద్రప్రభుత్వ బాగస్వామ్యంతో రా ష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తుంది. మహిళ 3వ నెల గర్బం దరించినప్పటి వీరి సంక్షేమానికి ప్రభుత్వమే నడుము బిగించింది.దాదాపు వెయ్యి మందికి ఒక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు.ఇందులో ఆ ప్రాంత గర్బవతులు, బాలింతలతోపాటు 25 వరకు పిల్లలను సంరక్షించాల్సి ఉంది. ఇందుకోసం ప్రభుత్వం విధివిదానాలతోపాటు లక్ష లాది రూపాయల నిధులను వెచ్చిస్తుంది. మూ దంచెలుగా పర్యవేక్షణ చేస్తుంది.బిడ్డను ప్రసవించిన అనంతరం బిడ్డకు మూడేళ్ల వయస్సు వచ్చేంతవరకు బాలింత సమయంలో సైతం ఖరూ ్జరం, చిక్కీలు, పాలు, గ్రుడ్లు, రాగిపిండి తదిర పౌష్టికాహారాన్ని తల్లికి ఇంటివద్దకే అందిస్తారు. ఆ తరువాత బిడ్డకు మూడేళ్ల వయస్సు నుంచి 5ఏళ్ల వయస్సు నిండెంతవరకు అంగన్‌వాడీ కేంద్రంలో ఉంచి సంరక్షిస్తారు. ఆటపాటల ద్వారా విద్యాబోధన చేస్తారు.

ఈ సమయంలో పాలు,గ్రుడ్లు,తదితర పౌష్టికాహారం చిన్నారులకు అందిస్తారు.ఇందుకోసం ప్రతి గ్రామంలో రెండుమూడు అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటుచేశారు.

కందుకూరు ప్రాజక్టు పరిధిలో వలేటివారిపాలెం మండలం ఉంది.ప్రతిగ్రా మంలో రెండు మూడు కేంద్రాలను ఏర్పాటుచేశారు .దాదాపు 50కి పైగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.100మంది సిబ బ్బం ది ఉన్నారు.పరిపాలనా సౌలభ్యం నిమిత్తం మం డాలన్ని రెండు సెక్టర్‌లుగా విభజించారు .పర్యవేక్షణ నిమిత్తం ఒక సీడీపీవో, ఇద్దరు సూపర్‌వైజర్లు ఉన్నారు.

**జరుగుతున్న తీరు పిల్లలు ఉండరు:** చాలా గ్రామాల్లో చాలినంతమంది పిల్లలు ఉండరు. ఎక్కువ గ్రామాల్లో నలుగురు లేదా ఐదుగురు పిల్లలతో కాలం గడుపు తుంటారు.దీంతో కార్యకర్తలు ఉసూరుమంటుంటారు. నలదలపూ రు,శాఖవరం, కలవళ్ల,పోకూరు,కొండారెడ్డిపాలెం,రోళ్లపాడు,నూకవరం,శామీరపాలెం,కొండసముద్రం తదితర గ్రామాల్లో చిన్నారులు ఉండడం లేదు. రిజిస్టర్స్‌లో మాత్రం దాదాపు10నుంచి 15మందినిదాకా చూపిస్తుంటారు.

**సిబ్బంది గైరుహాజరు:** చాలా కేంద్రాల్లో పిల్లలు ఒకరిద్దరుండడంతో కార్యకర్తలు సైతం తమ తమ వ్యక్తిగతపనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయా లేదా కార్యకర్త ఎవరో ఒకరు మాత్రమే విధుల్లో ఉండడం తరచూ జరుగుతుండడం గమ నార్హం. బాలింతలకు ,గర్బవతలుకు,చిన్నారులకు పౌష్టికా హారం అందిం చడంలో విమర్శలు వినిపిస్తున్నాయి. సకాలంలో తగిన మోతాదులో ఇవ వ్వడం లేద న్న అపవాదును పలువురు కార్యకర్తలు మూటకట్టుకుంటున్నారు. అదేవిధంగా పౌష్టికాహారమైన పాలు, గ్రుడ్లు,చిక్కీలు, రాగిపిండి తదితరాలను సరఫరా చేయడానికి టెండరుదారుకి బాధ్యతలు ఇచ్చారు.వీటి సరఫరాలో నాణ్యతాప్రమాణాలు పాటించడంలేదు. సకాలంలో అందించడంలేదు.

**లోపభూయిష్టమైన అజమాయిషీ:** అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణకు ప్రాజక్టు అధికారిణితోపాటు సూపర్‌వైజర్లును ప్రభుత్వం నియమించింది. అయితే పర్య .వేక్షణ లోపభూయిష్టంగా ఉంది. ఉన్నతాధికారుల అశ్రద్ధ, స్థానిక అధికారులు నిర్లక్ష్యం పలితంగా ప్రభుత్వ ఆశయం నెరవేరవడం లేదు .జరుగుతున్న లోపాలను సకాలంలో గుర్తించి పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారు.

## ఆదాలతో వైసిపి జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి భేటీ



**నెల్లూరు రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** రూరల్ నియోజకవర్గం వైసిపి ఇంచార్జి మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్ రెడ్డితో మంగళవారం జిల్లా వైసిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నెల్లూరు నగరంలోని ఆదాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు రూరల్‌లో జిల్లాలో జరుగుతున్న పలు అంశాలపైన సుదీర్ఘంగా చర్చించారు.

## లుంబిని విద్యార్థి ప్రతిభ



**చేజర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త** చేజర్ల మండలంలో లుంబిని విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న మన్నెపల్లి వినయ్‌సాగర్‌కు జవహర్ నవోదయ ఎంట్రన్స్ టెస్టు లో సీటు సాధించినట్లు లుంబిని పాఠశాల కరస్పాండెంట్ డి.రమేష్ తెలి పారు .ఈ సందర్భంగా లుంబీని పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న వినయ్‌సాగర్ నవోదయ ఎంట్రన్ టెస్టులు మర్రిపాడు మండలం కృష్ణాపురంలో సీటు సాదిం చినట్లు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు పాఠశాలలో క్రమశిక్ష ణతో కూడిన విద్యను ఉపాధ్యాయులు విద్యార్దులకు అందించడంతో ఎ ఎంట్రన్స్ టెస్టులో అయిన త మపాఠశాల విద్యార్దులు ప్రతిభ కనబరస్తున్నారని తెలి పారు .ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## స్కూల్ మేనేజ్‌మెంట్ కమీటి ఎన్నికలను సజావుగా నిర్వహించండి



**కలువాయి ఆగష్టు 6 ప్రభాతవార్త** ఈనెల 8న మండలంలోని అన్ని పాఠశాలల నం దు జరగనున్న స్కూల్ మేనేజ్‌మెంట్ కమీటి ఎన్నికలను సజావుగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి పి.ప్రభాకర్‌రావు తెలిపారు. మంగళవారం స్థా నిక మండల పరిషత్ కార్యాలయం నందు ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ప్రభాకర్‌రావు మాట్లాడుతు ఎస్‌ఎంసి ఎన్నికలలో ఎలాంటి లోపాలు అవరోధాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సభ్యుల ఎన్నిక చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక నూరు శాతం సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఎంఇఒ,1,2 రేణుకా,శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యాసంబంధిత విషయాలపై మండల విద్యాశాఖా ది కారులు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.ఎస్‌ఎంసి ఎన్నికలు నిర్వహణ అంశాలపై రిసోర్స్ పర్స న్‌గా వల్లూరు కృష్ణారెడ్డి, కార్యక్రమంలో అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో దాచూరు,చీపినాపి,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి,జనార్దన్‌రెడ్డి, సిఆర్‌ఎంటిలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## విద్యుత్ షాకుతో కార్మికుడు మృతి



సీతారామపురం ఆగష్టు 6 ప్రభాతవార్త విద్యుత్ షాక్ తగలి కార్మికుడు మృతి చెందిన ఘటన మంగళవారం సీతారామపురంలో జరిగింది. స్దానికుల కథనం మేరకు వివరాలలోకి వెళితే మండలంలోని తోట కాలనీకి చెందిన గారపాటి చె న్నకేశవులు (40) సంవత్సరాలు అనే వ్యక్తి ప్రవేటుగా కరెంట్ పనులు చేసు కుంటు జీవనం సాగిస్తుండే వాడు. బెస్తకాలనీలోని ఒ ఇంటికి విద్యుత్ రిఫేరు పనికి వెళ్లి పనులు పూర్తి అయిన తరువాత కరెంట్ పునర్దురణ కొరకు సమీ పంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి కరెంటును పునరుద్దించే క్రమంలో విద్యుత్ షాకు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు. విద్యుత్ సర ఫరా ఎంత సేపటకి రాకపోవడంతో స్దానికుల ఫిర్యాదు మేరకు విద్యుత్ సిబ్బంది ట్రాన్స్‌పార్మవద్దకు వెళ్లే సరికి వ్యక్తి మృతిచెంది వుండడంలో 108 అంబులెన్స్ నుండి సమీప ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యసిబ్బంది పరీక్షలు జరిపి కార్మికుడు మృతి చెందాడని నిర్దారించారు.మృతుడుకి ఒక కుమారుడు,ఒకకుమార్తెఉన్నారు. మృతుడు కుటుంబాన్ని ఆదుకోవాలని మృతిని బందువులు గ్రామస్తులు కోరుతున్నారు.

## పుట్టిన ప్రతిబిడ్డకు తల్లిపాలు మొదటి టీకా



చేజర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త పుట్టిన ప్రతిబిడ్డకు తల్లిపాలు మొదటి టీకాలా పనిచేస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ తెలిపారు.ఈ సంరద్బంగా మండ లంలోని గొల్లపల్లి 2 అంగన్‌వాడీ కేం ద్రంలో మంగళవారం తల్లిపాల వారో త్సవాలు నిర్వహించారు. జిల్లా అధికా రులఆదేశానుసారం అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతు బిడ్డ పుట్టిన ఒక గంటలోపల తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అలాగే ఆతల్లికి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తల్లికి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగ న్‌వాడీ కార్యకర్తలు పద్మ,విజయకుమారి, సునీత, షాహినా, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన డిప్యూటి డిఇఒ



**చేజర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త** చేజర్ల మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలను డిప్యూటి డిఇఒ. గోపా ల్ ఆఖస్మికంగా పరిశీలించారు. తూర్పుపల్లి, ఆదూరుపల్లి , ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. తూ ర్పుపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల గదులలో పైన పెచ్చులను గమనించిన ఆయన విద్యార్దులను ఆ రూంలో కూర్చోపెట్టవద్దని ఉపాధ్యాయులకు సూచిం చారు. నాడు,నేడు కింద మంజూరు అయిన భవ నాలను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్దుల యొక్క విద్యానాణ్యతను పరిశీ లించారు. రానున్న పదోతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాదించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొగిలిచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**లింగసముద్రం(కందుకూరు), ఆగష్టు 6, ప్రభాతవార్త** మండలంలోని మొగిలిచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సూపర్‌వైజర్ రాధా మాట్లాడుతూ ప్రతి బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే రక్ష అని అన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన ప్రతి తల్లి గుర్తుంచు కోవా ల్సిన ముఖ్యమైన సమాచారం గురించి తెలియజేశారు. మొదటి ఆరు నెలల వరకు మీ శిశువుకు చనుబాలు ఆహారంగా ఇవ్వాలని, ఆరు నెలల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని కూడా ఇవ్వాలని, మీ బిడ్డకు మీరు ఎంత ఎక్కువగా చనుబాలు ఇస్తే అంత ఎక్కువగా పాలు ఉత్పత్తి అవుతాయని అన్నారు. జన్మించిన మొదటి గంటలోనే కేవలం తల్లిపాలు బిడ్డకు జీవ రక్షక బిందు వులు అని, బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లి యొక్క పసుపు రంగులోని చిక్కటి పాలు ముర్రుపాలు ఇవ్వాలన్నారు. తల్లిపాలు తాగించడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు మార్తమ్మ, సులోచన, శ్రీదేవి, ప్రసన్న, ఓబులమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దగదర్తి శివాలయంలో మంగళగౌరి వ్రతం



**దగదర్తి, ఆగష్టు 6 ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలోని శివాలయంలో శ్రావణమాసం సందర్బం గా మంగళవారం మంగళగౌరి వ్రతం నిర్వహిం చా రు. ఈ సందర్బంగా లక్ష కుంకు మార్చన జరిగింది. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రతం నిర్వహించారు. ఈ వ్రతం చేసినందు వల్ల పెళ్లి కాని వారికి పెళ్లి జరుగు తుందని, విద్య, భార్య భర్తలు కలిసి చేస్తే వారి బంధం బలపడుతుంని ఆలయ అర్చకులు తెలిపారు. పూజలు అనంతరం తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## వ్యవసాయాధికారులతో తహశిల్దార్ సమావేశం



కలిగిరి,ఆగష్టు6ప్రభాతవార్త మండ లంలోని వ్యవసాయాధికారులతో కలిగిరి తహశిల్దార్ కిశోర్ బాబు మంగళవారం సమావేశం నిర్వహించారు. తహశిల్దార్ కార్యలయంలో జరిగిన ఈ సమా వేశంలో తహశిల్దార్ మాట్లాడుతూ ప్రతి రైతుకు అవసరమైన అన్నిసలహా లు, సూచనలు వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు రైతులకు తెలయచేయా లన్నారు. రైతుల పోలాలకుసంబందించిన పచ్చిరొట్ట విత్తనా లు,ఎరువులు,పురుగు మందులు,విత్త నాలు,సకాలంలో వారికి అందించి సహకరించాలన్నారు.రైతుల పంట కు ఇన్సూరెన్స్ చేసే విషయంలో రైతులకు అవగాహన కల్పించి ఈకెవై తప్పని సరిగా చేయిం చాలన్నారు.మండల వ్యవసాయాధాకారి, సచివాలయాల వ్యవసాయ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో వుండివారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారితో పాటు సచివాలయాల వ్యవసాయ సహాయకులు వున్నారు.

## ఆ భూములు మావే
## - సోమిరెడ్డి ఆరోపణలు అవాస్తవం



**మనుబోలు, ఆగష్టు 6, ప్రభాతవార్త** చెన్నై- కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారి వద్ద 23/2 సర్వే నెంబరులో 8ఎకరాల భూములు తనవేనని తాను కబ్జా చేసినట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి సోమవారం చేసిన ఆరోపణలను ఆ గ్రామ వైకాపా నేత, మాజీ వ్యవసాయ డైరక్టర్ చందలూరు శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. తనకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా కాగితాలను చూపిస్తూ మాట్లాడారు. దీనికి సంబంధించిన వివరాలను శ్రీనివాసులుయాదవ్ మీడియాకు తెలిపారు. 2014సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మీరు మంత్రిగా పని చేస్తున్న రోజుల్లో ఈ సర్వే నెంబరులో 1బి, అడంగల్‌లు ఎక్కించుకున్నానని, ఆ పొలం మీద తీసుకున్న రుణమాఫీ జరిగిందని చందలూరు శ్రీనివాస్ యాదవ్ వివరించారు. ఈ పొలాలకు శిస్తు కడుతూ మీరు ఇచ్చిన భూ సార పరీక్ష సర్టిఫికేట్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటో, మీ ఫోటో ఉన్న సర్టిఫికేట్‌ను మీడియాకు చూపించారు. 2015-2020 మధ్య జరిగిన రీ సర్వేలో తనకు పట్టాలు ఇచ్చారని శ్రీనివాసులుయాదవ్ తెలిపారు. తన దగ్గర అన్ని జెన్యూన్‌గా పొలం కాగితాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నా పొలంలోకి వచ్చి ప్రెస్ మీట్‌పెట్టడం ఏమిటని శ్రీనివాసుయాదవ్ నిలదీశారు. నా పొలం జోలికి వస్తే నేను కోర్టుకు వెళ్తానని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. అనంతరం ఆయన సోదరుడు చందలూరు రఘురామ యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ రూ.40కోట్ల రూపాయలు పొలం విలువ చేస్తాయని చెబుతున్నారని, రూ.20కోట్లు మాకిచ్చి, రూ.20కోట్ల మీరు తీసుకోవాలని సలహా ఇచ్చారు. కొమ్మలపూడి గ్రామంలో తెలుగుదేశం నాయకుడు భాస్కర్ రెడ్డి 25ఎకరాలు, ఆదినారాయణరెడ్డి పొటేళ్ల కాలువ వద్ద పొలాన్ని కబ్జా చేసి రైతులకు నీరు పోకుండా చేస్తున్నారని ఆరోపించారు. అలాగే చెరువును ఆక్రమించి వం దల ఎకరాలు ఆక్రమణలకు పాల్పడుతున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి గ్రామానికి వచ్చి పరిశీలించి వీటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసులురెడ్డి అనే రైతు తన పొలం దగ్గర మట్టి పోసి దిగుదల రైతులను ఇబ్బంది పెడుతున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో ఆ గ్రామ వైకాపా నాయకులు బట్టా మస్తాన్, బట్టా వీరరాఘవయ్య, గుర్రం ప్రభాకర్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే నాగూర్, చెరుకుమూడి వైకాపా నేత కూరపాటి కరిముల్లా, నెల్లిపూడి వెంకటేశ్వర్లు, నెల్లిపూడి ఆదెయ్య, నెల్లిపూడి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెఎన్‌ఆర్ పాఠశాల విద్యార్థి మృతి ఘటన పై వేసిన విచారణ కమిటీ రిపోర్ట్ బయట పెట్టాలి



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 6, ప్రభాతవార్త** ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో కెఎన్ఆర్ పాఠ శాలలో విద్యార్థి మృతి ఘటన పై జులై 26వ తేది రాష్ట్ర ప్రభుత్వం విచారణకుఆదేశించింది. ఆ రిపోర్ట్ బయట పెట్టాలని జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్ఓ లవన్నకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పి. ఆదిత్య సాయి మాట్లాడుతూ కెఎన్ఆర్ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న భవనం కిటికి స్లాబ్ కింద పడి మహేంద్ర అనే విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన జరిగి పది రోజులు గడుస్తున్నా ఆ భవనం నిర్మించిన కాంట్రాక్టర్, హెడమాస్టర్ పై ఎటువంటి చర్యలు లేవు అసలు రాష్ట్ర ప్రభుత్వం విచారణ రిపోర్ట్ బయట పెట్టాలని నాడు నేడు పనులు పై విజిలెన్స్ విచారణ జరిపించాలని ఇటువంటి ఘటనలు జరగ కుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. హరీష్, వెంకటేష్, శివ, గోపి, షరీష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో సమస్యలను పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 6, ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ సమ స్యలని వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ ఎఫ్, అఖిలభారత విద్యార్థి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ నెల్లూరు కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు పలు విద్యార్థిలు సమస్యలు పైన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వసతి గృహాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెద్ద ఎత్తున నివాదాలు చేసారు. జిల్లాల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ పోస్టలను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. దోమల పెడతా లేకుండా వసతి గృహాల్లో కిటికీలకు మెసులు విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న డైట్ కాస్ట్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని మాస్తవ్ షరీఫ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కిషోర్, టౌన్ ప్రెసిడెంట్ వర్మ, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దొంగలించిన వారిపై చర్యలు తీసుకోండి
### ఏమీ చేయలేమని చేతులెత్తేసిన అధికారులు



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 6, ప్రభాతవార్త** : జిల్లాలో 434 మంది రైతులను మోసం చేసి ఐదు కోట్ల రూపాయల మీద దోచు కున్న వ్యక్తులపై కేసులు నమోదు చసి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి సాయి డిమాండ్ చేశారు. ఇదే విషయం సిపిఐ ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించి నెల్లూరు కలె క్టరేట్ ఎదుట భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మీడి యాతో మాట్లాడుతూ 2200 పుట్లువరి ధ్యానం రైతుల నుంచి సేకరించిన సాయి బాబా రైస్ మిల్ నుంచి ధాన్యాన్ని దొంగలించి గుడాముల్లో సీజ్ చేసిన నలుగురు వ్యక్తులపై చర్యలు తీసుకొని వెంటనే ఆ ధాన్యాన్ని రైతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా రైస్ మిల్లర్లు దోచుకుంటుంటే మేము చేయగలమని అధికారులు చేతులెత్తేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దొంగలించే వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని సిపిఐ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వనజ స్టాలిన్, వెంకటేష్, నరసింహ పలువురు రైతులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



పొదలకూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త : పొదలకూరు మండల నూతన తహశీల్దార్‌గా మలిశెట్టి సారంగపాణి బాధ్యతలు స్వీకరించారు. ఈయన వాకాడు మండలం డిప్యూటి తహశీ ల్దారుగా పదోన్నతి పై పొదలకూరుకు వచ్చారు. మంగళవారం పొదలకూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు కలిసి వారిని శాలువలతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. తహశీల్దార్‌ను సన్మానించిన వారిలో ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు రూరల్ జిల్లా వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్, పొదలకూరు టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుబ్బం మీరామధు, పిన్నెల ప్రభాకర్, ఆకులూరు విజయ, పెసల రాము, కృష్ణం రమణయ్య, మణిస్వామి పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో తల్లిపాల వారోత్సవాలు



**నెల్లూరు,ఆగష్టు6 ప్రభాతవార్త-విద్య** అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గాంధీనగర్-2లో తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత ముఖ్యఅతిధిగా పాల్గొని పాట్లాడారు. జన్మించిన ప్రతి శిశువుకు తల్లిపాలను పట్టించాలన్నారు. నవజాత శిశువుకు తల్లిపాలకంటే మించిన దివ్యాచౌషధం మరొకటి లేదని పేర్కొన్నారు. పుట్టిన గంట నుండి బిడ్డకు తల్లిపాలు పటించాలని, అలాగే ఇలా పాలు పట్టించటం ద్వారా తల్లికి, బిడ్డకు ఇద్దరికి మంచి ఆరోగ్యం లభిసు ందన్నారు. డబ్బాపాలు వద్దు-తల్లిపాలు ముద్దు అనే నినాదంతో బాలింతలు శిశువులకు పాలు పట్టించాలని కోరారు. అనంతరం బాలింతలు అడిగన ప్రశ్నలకు ఆమె సమాదానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శీనమ్మ,సుజాత, వహీదా, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాడే సమావేశంను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పెంచలయ్య



**పొదలకూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త :** పొదలకూరులో జరుగుతున్న ఆశా డే సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడాను మాతాశిశు మరణాలు జరగ కూడదని మాత శిశు మరణాలు తగ్గించుటకు ముఖ్యంగా గర్భవతులను 12 వారాల లోపు గుర్తించి వారి వివరాలను ఎప్పటికప్పుడు ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయ్యాలని వారికి పౌష్టికాహారాన్ని అందించుట, హిమోగ్లోబిన్ పెంచుకునేందుకు ఐరన్ మాత్రలను మింగే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందగా ఆరోగ్య సహాయకులకు ఆదేశించారు, ప్రతి గర్భవతి ప్రతి నెల 9వ తేదిన ప్రధానమంత్రి మాతృ వందన యోజన కార్యక్రమం కింద డాక్టర్‌చే పరీక్షలు చేయించాలని అక్కడ ఉచితంగా స్కానింగ్, రక్త పరీక్షలు నిర్వహిస్తారని తదనగుణంగా వారికి అవసరమైన మాత్రలను కడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎల్‌సిడిసి సర్వే కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించుటకు మరొక వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని పొడిగించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క ఆశ కార్యకర్త ఇంటింటికి వెళ్లి స్పర్శలేని మచ్చలు రాగి రంగు మచ్చలు కలిగి ఉన్నాయి. వారిని గుర్తించడం ద్వారా వారిని సత్వరమే ఎండిటి చికిత్సల ద్వారా మాత్రల ద్వారా చికిత్స అందించి అంగవైకల్యం నుంచి కాపాడును జరుగుతుందని తెలియజేశారు. వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా ప్రజలు ఎవ్వరు కూడాను సీజనల్ వ్యాధుల గురించి సీజనల్ వ్యా ధులకు బారిన పడకుండా ఉండేందుకు సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సహాయకులకు తెలిపారు. గ్రామంలో ముగ్గురు వ్యక్తులకు మించి డయేరియా వ్యాధిని బాధపడుతుంటే వారికి సత్వర చికిత్స అందించి ఆ గ్రామంలో వైద్య శిభిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, వ్యాధులపైన ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం ద్వారా దోమకాటు వ్యాదులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా మెదడువాపు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కిరణ్, రిషిత, ఆరోగ్య విస్తరణాధికారి టి. రవికుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు మస్తాన్ బి, ఆరోగ్య సహాయకులు, మిడ్లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్‌కు టిడిపి నేతల సత్కారం



**రాపూరు,ఆగష్టు6ప్రభాతవార్త** రాపూరు పోలీసు సర్కిల్ ఇనస్పెక్టర్ టి.విజయ కృష్ణను మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్‌రెడ్డిలు కలసి ఘ నంగా సత్కరించారు. నూత నంగా భాద్యతలు స్వీకరించిన సందర్బంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలసిన నాయకులు ఆయనకు శాలువా కప్పి,స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణపై దృష్టి సారించాలని ఆయనను కోరా రు.ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీ ఇసల్ల సూర్య ప్రకాష్,బొజ్జనపల్లి సర్పంచ్ ఏటూరు నాగభూషణం రెడ్డి,నాయకులు పఠాన్‌ఖాన్‌బాషా, సమయం ప్రసాద్,కూనిపోగు కన్నయ్య, చీర్ల రామయ్య, రమణ య్య,మందాటి చంద్రమోహన్ తదితరులున్నారు.

## మహిళా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**రాపూరు,ఆగష్టు6ప్రభాతవార్త** మహిళా చట్టాలపై ప్రజలకు అవగాహ కల్పించాలని రా పూరు ఐసిడిఎస్ సూపర్ వైజర్ సునంధ కోరారు. మం గళవారం రాపూరులోని మం డల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో భేటి బచావో. .బేటి పడావో(ఆడ పిల్లను కాపాడుదాం..ఆడపిల్లలను చదివిద్దాం)కార్యక్రమం పై అంగన్‌వాడి కార్యకర్తలకు,మహిళా సంరక్షణ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా సిడిపిఒ సునంధ మాట్లాడుతూ 2015లో ఆడబిడ్డలచదువు,సంక్షేమం కొరకు ఈ పథకం ప్రారంబించినట్లు వివరించారు. ఇందులో ముఖ్య ఉద్దేశం ఆడబిడ్డలకు విద్యను అందించడం,బాల్య వివా హాలు జరగకుండా చూడం, వారిపై లైంగిక దాడులు జరగకుండా చూడటం, వారికి మహిళా హక్కులు తెలపం డం,లింగ వివక్ష లేకుండా చూడటం వంటి వన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో మహిళలకు వారి హక్కులను తెలిపి వారిని సంరక్షించడంతో పాటు, ఆడబిడ్డలు బాగా చదువుకునేలా చూడాలనిబడికి వెల్లకుండా బడి బయట వున్న ఆడ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలకు పంపేలా చర్యలు తీసుకోనిఈ కార్యక్రమంపై ప్రజ లకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ గంగయ్య,రాపూరుఎస్సై మాల్యాద్రీ, డిప్యూటీ తహశిల్దార్ సురేఖ, ఐసిపిఎస్,డిసిపిఓ సురేష్, సిజెడబ్యూఎస్ ఎన్జీఒ శ్రీనివాసరావు,షేక్ షాహస్,సిఏఓ ఎస్‌సీ ఐసిపిఎస్ అద్వకేట్ మంజుల,సోషల్ వర్కర్ పావనీ కుమారి, వెలగు ఇన్‌చార్జ్ ఏపియం మాధవి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మీ,సౌజన్య,పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు,మహిళా సంరక్షణ కార్యదర్శులు వున్నారు.

## సర్కిల్ ఇనస్పెక్టర్‌కు టిడిపి.బిజేపి నేతల సత్కారం



**రాపూరు,ఆగష్టు6ప్రభాతవార్త** రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన టి. విజయ కృష్ణను మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల ఆద్యక్షుడు దందోలు వెంక టే శ్వర రెడ్డి, బిజేపి మండల ఆధ్యక్షుడు దూడల పెంచల య్య కలసి శాలువా కప్పి అభి నందనలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు కృషి చేయాలని వారు ఈ సందర్భంగా సిఐను కోరారు.టిడిపి యూత్ నాయకుడు దందోలు హరిక్రిష్ణా రెడ్డి, ఆందెన మాధవ రెడ్డి,అంకయ్య, పుల్లయ్య,పలువురు బిజేపి నాయకులు వున్నారు.

## తల్లి పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తుంది



కావలి, ఆగష్టు 6 ప్రభాతవార్త తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి, ఎదుగుదలకు ఎంతగానో మేలు చేస్తుందని వైద్యులు అవగాహన కల్పించారు. వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ డే సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం కావలి ఏరియా వైద్యశాలలో ఉమెన్ డాక్టర్స్ వింగ్, పింక్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో కావలి ఐయంఎ సహకారంతో బ్రెస్ట్ ఫీడింగ్‌పై బాలింతలకు, గర్భవతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు ఎన్నో ఉపయోగకరమైన ప్రయోజనాలు వుంటాయన్నారు. మహిళా వైద్యులు, గైనకాలజిస్టులు ఈ విషయంపై సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు డాక్టర్ ఉషా సతీష్, కార్యదర్శి డాక్టర్ రష్మీ, డాక్టర్ రమ్య, పింక్ హెల్త్ మిషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఉషా పార్ధసారధి, కార్యదర్శి డాక్టర్ లక్ష్మి, ఐయంఎ అధ్యక్షులు, ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, ఐయంఎ గౌరవ సలహాదారులు, వివిధ సంఘాల బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ అల్లంపాటి శ్రీనివాసులు, డాక్టర్ సతీష్, ఐయంఎ వైద్యులు, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ నళినిపద్మ తదితర డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం గర్భవతులకు,బాలింతలకు రొట్టెలు అందజేశారు.

## రైల్వే ఉద్యోగులకు వైద్య శిబిరం



**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే హాస్పిటల్‌లో మంగళవారం నెల్లూరులోని కిమ్స్, ఒంగోలులోని రైల్వే హాస్పిటల్ ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులకు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రైల్వే చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్, అసిస్టెంట్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణారావు, కార్డియాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, గైనకాలజిస్ట్, ఆర్థో పెడిక్స్, ఆస్తమాలజీ, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు పాల్గొని 162 మందికి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు నిర్వహించిన వారికి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు.

## ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రం తనిఖీ



**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట గ్రామ పంచాయతీకి చెందిన చెత్త నుండి సంపద తయారీ చేసే కేంద్రాన్ని మంగళవారం ఇన్‌చార్జ్ ఎంపిడివో సిహెచ్.శ్రీదేవి తనిఖీ చేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు చెత్త నుండి సంపద తయారీ చేసే కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చి వాటి ద్వారా వచ్చే ఆదాయంతో పంచాయతీ కార్యకలాపాలకు ఉపయోగించాలనే సంకల్పంతో వీటిని ఉన్నతాధికారుల సూచనల మేరకు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాలన్నింటిని వినియోగంలోకి తీసుకొచ్చి పూర్వ వైభవం కల్పిస్తామన్నారు. ఆమె వెంట పంచాయతీ సర్పంచ్ గండూరు మంజుల, కార్యదర్శి ఎస్.కె.మహబూబ్‌బాషాలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా ఉపకరణాలు అందజేసిన పి.వి.తులసి



**కావలి రూరల్, ఆగస్టు 6 ప్రభాత వార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ మార్కండేయపురం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ఎనజిక్ కంగన్ వాటర్ అయనైజర్ డిస్ట్రిబ్యూటర్ పి.వి.తులసి ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు తదితర విద్యా ఉపకరణాలు, రుచికరమైన ఐస్‌క్రీమ్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పి.వి.తులసి మాట్లాడుతూ మా మామ పి.చెన్నకేశవులు 5వ వర్థంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం నిరుపేద విద్యార్థులకు విద్యా ఉపకరణాలు అందజేయడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం తగిన సాయం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చెన్నకృష్ణయ్య, ఉపాధ్యాయులు టి.రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ఎనజిక్ కంగన్ డిస్ట్రిబ్యూటర్ పి.వి.తులసి, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న యూనిఫామ్, బెల్ట్, షూస్,బుక్స్, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టకరం : అంగన్‌వాడి సూపర్వైజర్ సుబ్బమ్మ



**ముత్తుకూరు, ఆగస్టు 6, ప్రభాత వార్త :** తల్లిపాలు బిడ్డకు శ్రేష్టకరమని అంగన్‌వాడి సూపర్వైజర్ సుబ్బమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వల్లూరు పంచాయితీలోని చుట్టుగుంట అంగన్‌వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.సూపర్‌వైజర్ సుబ్బమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి పిల్లలకు ఎటువంటి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లులు బిడ్డలకు సంవత్సరం పాటు తల్లి పాలు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, పావని, అంగన్‌వాడి కార్యకర్తలు నాగమణి, లావణ్య, ప్రభావతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పొట్టెంపాడులో తల్లిపాలు వారోత్సవాలు



**ముత్తుకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని పొట్టెంపాడు పంచాయితీలో మంగళవారం తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. మంజుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తల్లిని ఉద్దేశించి మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా అని తెలిపారు. జన్మించిన బిడ్డకు అరగంటలోపు తల్లి పాలు తాగించాలని ఇలా తాగించడం వల్ల ఆ పాలల్లో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని రోగాల భారిన పడకుండా బిడ్డను కాపాడుకోవచ్చని దీని వల్ల తల్లికి బిడ్డకి అనుబంధం బలపడుతుందన్నారు. దీనివల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చని ఆరునెల కచ్చితంగా తల్లిపాలు బిడ్డకు ఇవ్వాలని ఏడో నెల నుంచి అనుబంధ పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాలు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. గర్భవతులకు బాలింతలకు అంగన్‌వాడీలో పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు డి. కౌసల్య, ఎం. మాధవి, ఏఎన్ఎం సుమతి, వందనమ్మ, ఆశ వర్కర్ అంగన్‌వాడి హెల్పర్ జి. సుబ్బరత్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నడివీధి పోలేరమ్మతల్లి కళాపకర్షణ



**జలదంకి, ఆగష్ట్6, ప్రభాతవార్త :** జలదంకి నడివీధి పోలేరమ్మ తల్లి కళాపకర్షణ మంగళవారం భక్తిశ్రద్దలతో నిర్వహించారు.స్తానిక జాన కీరా మలింగేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్‌శర్మ ఆద్వర్యంలో పండిత బృందం అమ్మవారికి పుణ్యాహవచనం,మండపారాధన, కలశస్తాపన వంటి పూజాది కార్యక్రమాలు చేశారు.అనంతరం హోమాలు నిర్వహించారు.గ్రామ నడిబొడ్డున వున్న అమ్మవారి చెట్టు అనాదినుంచి పూజలందుకునేది.అయితే ఇటీవల చెట్టు ఎందుకనో బిన్నమైంది.దీంతో గ్రామ పెద్దలు చెట్టు పునర్ నిర్మాణానికి పూనుకోవాలని సంకల్పించారు. భక్తులకు కొంగుబంగారమైన దేవతాచెట్టు విషయమై సాంప్రదాయ బద్దంగ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈక్రమంలో ఉదయంనుంచే పెద్దలు అరుగువద్దకు చేరుకొని ప్రత్యేకకార్యక్రమాలు చేపట్టారు.పునర్‌నిర్మాణం ఆశ్వయుజమాసంలో చేపట్టేందుకు నిశ్చయించారు.గ్రామ పెదకాపు దేవరపల్లి మధుసూదన్‌రెడ్డి,పెదగొల్ల కొండయ్య,పెద్దలు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు ప్రకృతి ప్రసాదించిన పౌష్టికాహారం



**వేగూరు(కోవూరు,) ఆగస్టు 6 ప్రభాతవార్త :** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన పౌష్టికాహారమని మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో వారు మాట్లాడుతూ పిల్లలకు తల్లి పాలే ముద్దని, డబ్బాపాలు పట్టవద్దని ఈ సందర్భంగా ఆమె సూచించారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే వారిలో రోగనిరోధక శక్తి తగ్గి భవిష్యత్తులో పలు రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశముందన్నారు. గ్రామ సర్పంచ్ అమరావతి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను తెలిపేందుకే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిపాలే బిడ్డకు టీకా అని, పుట్టిన గంటలోపు ముర్రిపాలు అందించడం ద్వారా తల్లి బిడ్డకు అనుబంధాన్ని పెంచుతుందన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు బి. రాజేశ్వరి, టీడీపీ సీనియర్ నాయకులు బి. సుబ్బానాయుడు, హెచ్ఎం వి. రామిరెడ్డి, ఎంఎస్‌కే ఎన్. శైలజ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## తహసీల్దార్‌ను అభినందించిన ముస్లిం మైనార్టీ నేతలు



కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :కోవూరు మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మలానంద బాబాను మంగళ వారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కోవూరు మండల మైనార్టీ నేతలు కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా వారు తహసీల్దార్‌తో పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ మసూద్, ఉపాధ్యక్షుడు షేక్. జమీర్, ప్రధాన కార్యదర్శి షేక్. జహంగీర్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్. నాసిర్, షేక్ మహ్మద్, ఖాజారంతుల్లా , రఫీ, ఖాసీం, తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త** :కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుతం సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీరామాంజనేయులుఅన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్ల శాతాన్ని మరింత పెంచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల్లో కూడా అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అందించే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా మంచినీటి పైప్‌లైన్‌లు లీకేజీలు ఉంటే వెంటనే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు యుద్ధప్రాతిపదికన వాటికి మరమ్మతులు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రక్షిత నీటి పథకాలకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ జగదీష్‌లు పలు సూచనలు చేశారు.

## తల్లిపాలల్లో వ్యాధి నిరోధక శక్తి మెండు



**కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు చాలా శ్రేష్టమని, తల్లిపాలల్లో పిల్లల పెరుగుదలకు కావాల్సిన పోషకాలు లభిస్తాయని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ ఏరియాలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు పాలిస్తే తల్లి శరీరం బలహీన పడిపోతుందని అపోహ ప్రతి ఒక్కరిలో ఉందని, అది సరికాదన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా చిన్నారుల్లో రోగనిరోధక శక్తి ఘననీయంగా పెరుగుతుందన్నారు.ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తల్లిపాల యొక్క విశిష్టతను గర్భవతులకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు విజయమ్మ, సాహితీ, బిందు , కృష్ణవేణి, దుర్గ, ప్రమీలా, సౌదామిని, ఎంఎస్‌కే దొరసానమ్మ, తదితరులు ఉన్నారు.

## ఏపీటీఎఫ్ మహా సభలను జయప్రదం చేయండి



**కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త** :ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ సంస్థను స్థాపించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 10వ తేది శనివారం నెల్లూరులోని టౌన్ హాల్‌లో విద్యా వైజ్ఞానిక మహా సభలను నిర్వహించడం జరుగుతుందని ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ తెలిపారు. ఈ మేరకు మంగ ళవారం స్థానిక మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో ఈ మహా సభలకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. మాట్లాడుతూ విద్యా రంగంలో సమకాలిన సమస్యల గురించి ప్రస్తుత విద్యార్థుల్లో ఉన్న విపరీత ధోరణిల గురించి మేధావులు, విద్యారంగ నిపుణులతో చర్చించేందుకు ఈ మహాసభలను వేదికగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.మండలంలోని ఉపాధ్యాయులందరూ ఈ మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ , ఏపీటీ ఎఫ్ ప్రతినిధులు రాజశేఖర్, శ్రీనివాసులు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేతాజీనగర్(కోవూరు), ఆగస్టు 6, ప్రభాతవార్త** : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసూన తెలిపారు. కోవూరు మం డలం నేతాజీనగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తక్కువ ఖర్చుతో తయారు చేసే పలు పోషకాహారాలపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన ఏవిధమైన ఉపయోగాలు ఉంటాయో వారికి వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు నారాయణమ్మ, కమల, శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

## పాఠశాల ఎన్నికలను సక్రమంగా నిర్వహించేలా చూడాలి



**వింజమూరు,ఆగస్ట్6,ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని పాఠశాలల కమిటీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేలా టిడిపి నాయకులు చూడాలని వింజ మూరు మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 8న పాఠశాల కమిటీ ఎన్నికలు జరిగే నేపథ్యంలో పాఠశాల అభివృద్ధికి దోహదపడేవారిని ఎన్నిక చేసుకునేలా చూడాలన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో జరిగే ఎన్నికల్లో ఆయా టిడిపి నాయకులు పర్యవేక్షించాలని కోరారు.

## పులిగుంట రామిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని పాతవూరుకు చెందిన టిడిపి నేత, రైతు నాయకుడు పులిగుంట రామిరెడ్డి మృతదేహంపై పూల మాల వుంచి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాళులర్పించారు. పులిగుంట మృతి చెందాదన్న విషయం తెలుసుకుని మంగళవారం ఎమ్మెల్యే కావ్య టిడిపి నేతలతో ఆయన నివాసానికి వెళ్లారు. పులిగుంటకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ మండలాధ్యక్షుడు నాయుడు రాంప్రసాద్, టిడిపి ముస్లిం మైనార్టీ యువనేత అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు శిశువుకు సురక్షితం



**వరికుంటపాడు, ఆగస్ట్6, ప్రభాతవార్త:** పుట్టిన శిశువుకు తల్లి పాలు ఇవ్వడం ద్వార సురక్షితమని అంగన్‌వాడి సూపర్‌వైజర్ కళావతి అన్నారు.మంగళవారం మండలంలోని నార్తకొండాయపాళెం అంగన్‌వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగ అవగాహనా కార్యక్రమంనిర్వహించారు విరువూరు సచివాలయం పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాలకు సంబందించిన తల్లులకు ఈఅవగాహనాకార్యక్రమం నిర్వహించా రు.ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు తల్లి పాలలో చిన్నారికి అవసరమైన అన్ని పోషకాలు సంవృద్దిగ వుం టాయనిబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.తల్లి పాలపై ప్రతి మహిళ అవగామన కలిగివుండాలని సూసించారు .బాలింతలు,గర్భవతులుఆకు కూరలు,పండ్లు,పాలను ఎక్కువగ తీసుకోవాలని ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అంగన్‌వాడి కార్యకర్తలు వేసిన చిత్రా లు అందరిని ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో స్థానిక ఉన్నతపాఠశాల ప్రధానోపాద్యాయుడు వెంకట సుబ్బయ్య,మహిళా సంరక్షణ కార్యదర్శి ఖైరూన్‌బి,అంగన్‌వాడి కార్యకర్తలు అనూష,నాగూరమ్మ, భాగ్యమ్మ,రత్నమ్మ,చంద్రకళ,ప్రసూనాంబ,సుబ్బమ్మ సౌందర్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆషా డే కార్యక్రమం



**ఉదయగిరి,ఆగష్టు 6,ప్రభాత వార్త :** గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా కార్యకర్తలకు ఈ రోజు గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎం శివ కల్పన గారి ఆధ్వర్యంలో ఆషా డే నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మగ ఆరోగ్య సహాయకులు పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారిని ఆశా కార్యకర్తలకు తల్లిపాల ప్రాముఖ్యత మరియు జాతీయ నులిపురుగుల నివారణ దినము గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది ప్రతి ఆశా కార్యకర్త మీ పరిధిలోని పాలిచ్చు తల్లులకు గర్భవతులకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. తల్లి పాలప్రాముఖ్యత గురించి బాలింతలకు అంగన్వాడి సెంటర్ వారిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.తల్లిపాలు బిడ్డకు కాన్పు అయిన అరగంటలోపు ఇవ్వాలని తల్లిపాలు మాత్రమే ఆరు నెలల వరకు ఇవ్వాలని మిగితా ఎటువంటి పదార్థాలు బిడ్డకు ఇవ్వకూడదని తెలియజేశారు.తల్లి బిడ్డకు అరగంటలోపు ముర్రిపాలు తాపించినచో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి తల్లి బిడ్డల మధ్య మాతృత్వ బంధము ఏర్పడుతుందని తెలియజేశారు.ఈ నెల 20వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం శుభాకాంక్షలు మీ పరిధిలో ఉన్న పాఠశాలలు అంగన్వాడి సెంటర్లు కళాశాలలో ఆరు నెలల నుంచి 19 సంవత్సరాల లోపు చిన్నారులకు ఒక మోతాదు ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్న భోజన అనంతరము పంపిణీ చేయాలని తెలియజేశారు సంబంధిత డేటాను తయారు చేసుకుని ఉంచుకోవాలని తెలియజేశార ఆశా కార్యకర్తలకు ఎం సి పీ కార్డు గురించి పూర్తి చేయు విధానం గురించి ఆశ ఏఎన్ఎం లకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది ప్రభుత్వం ద్వారా అందే పారితోషికాల గురించి పి ఎం ఎం వై జే ఎస్ వై తదితర పథకాల పై అవగాహన కల్పించడమైనది ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమారి హెల్త్ ఎద్యుకేటర్ కలసపాటి వెంకట సుబ్బయ్య పర్యవేక్షకులు చెన్నయ్య అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడి ఉన్న ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయండి



**ఉదయగిరి,ఆగష్టు 6,ప్రభాతవార్త :** హోమ్ మినిస్టర్ ని కోరిన జిల్లా ఉద్యమ నేతలు .అభివృద్ధికి నోచక,వనరుల లేమితో కొట్టుమిట్టాడుతూ జనావాస లేమి ప్రాంతముగా మారుతున్న ఉదయ గిరిని, పరిసర నియోజక వర్గాలను కలిపి ప్రత్యేక జిల్లాగా చేయాలని రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత గారిని ఉదయగిరి జిల్లా సాధన ముఖ్య నేతలు కోరారు.ఈ రోజు మంగళవారం అమరావతిలో మంత్రి గారిని ఉదయగిరి జిల్లా నేతలు కలిసి ఆవశ్యకతను రెప్రజెంటేషన్ చేశారు.గత ప్రభుత్వపు జిల్లాల విభజనలో మా ప్రాంతానికి అన్యాయం జరిగిందని,మా డిమాండ్ ను పరిగణలోకి తీసుకొన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయగిరి,ఆత్మకూరు,కనిగిరి,బద్వేలు,గిద్దలూరు నియోజకవర్గాల పరిధిలోని 21 మెట్ట మండలాలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి 21 మెట్ట మండలాలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నాయని ముఖ్యమంత్రి గారికి విన్నపించారు,మూడు జిల్లాల వాసులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా ఏర్పాటు ద్వారా రవాణా,మౌళిక వసతుల కల్పన,విద్య,వైద్య రంగాలు,వ్యవసాయ రంగాలు మెరుగు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.మంత్రి గారు సానుకూలంగా స్పందించారు.మంత్రిని కలిసిన వారిలో ఉద్యమ నాయకులు డా.కె.వేణుగోపాల్,అన్నంరెడ్డి ఆంజనేయులు రెడ్డి,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డలకి అమృతం వంటివి




**బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త** తల్లిపాలు అమృతం వంటివని,ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.శకుంతల సూచించారు.బుచ్చిరెడ్డిపాళెం లోని 16,17 వవార్డులోన్ని అంగన్‌వాడీ 2 కేంద్రం పూలబావితోటలో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ పరిశీలించారు.ఈ సందర్భంగా తల్లులకు పలు సూచనలు చేశారు.ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు తాగించాలని అన్నారు.ముర్రుపాలలో వ్యాధి నిరోదక శక్తి వుంటుందని, తల్లిపాలు త్రాగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె వివరించారు. అలాగే తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.ప్రతి తల్లి పౌష్టికాహారం పూర్తి స్దాయిలో తీసుకొని బిడ్డలకు పాలు ఇవ్వాలని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో 17 వవార్డు కౌన్సిలర్ వైష్ణవి గర్భవతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. టిడిపినాయకులు మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, తాళ్ల నరసింహ స్వామి,పి సుమన్,అంగన్‌వాడీ కార్యకర్తలు పి.సుజన, పి .అనూషా,డి.కవిత,ఎంఎస్‌కె లక్ష్మీ, గర్భవతులు,బాలింతలు పాల్గోన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన మనుబోలు టీడీపీ నాయకులు



**మనుబోలు, ఆగష్టు 6, ప్రభా త వార్త** మనుబోలు తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం కొత్త తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్యను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కలుసుకుని పూలమాల వేసుకుని శాలువా కప్పి పరిచయం చేసుకున్నారు. 2024లో గెలిచిన కూటమి ప్రభుత్వంపై తహశీల్దార్ ప్రజాసమస్యలు పరిష్కారానికి రైతుల భూ సమస్యలు చక్కదిద్దేందుకు కృషి చేయాలని తిరుపతిపార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి తహశీల్దార్ సుబ్బయ్యను కోరారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ భూ సమస్యలు, రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్‌కుమార్, కలికి రమేష్‌రెడ్డి, శివుడు రాజాగౌడ్, కలికి సుధీర్‌రెడ్డి, పచ్చిపాల చంద్రశేఖర్‌రెడ్డి, బండ్ల హరి, మారంరెడ్డి రమణారెడ్డి, పుట్టా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కమిటీ ఎన్నికల నిర్వహణపై శిక్షణ



**వింజమూరు,ఆగస్ట్6,ప్రభాతవార్త :** వింజమూరు జడ్పీ ఉన్నతపాఠశాలలో పాఠశాల కమిటీ ఎన్నికల నిర్వహణపై ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ నిచ్చారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఎన్నికల నిర్వహణా విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ రెండేళ్ళ కాలపరిమితి కలిగిన కమిటీలను విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పూర్వ విద్యార్థులతో ఎంపిక చేయాలన్నారు. కమిటీలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు చెందిన సభ్యులు ఖచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాల కమిటీ చైర్మెన్ తరగతుల నిర్వహణ, నిధుల వినియోగం, ప్రభుత్వ పథకాల అమలు తీరును పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. మండలంలో 40ప్రాథమిక పాఠశాలలు, 2ప్రాథమికోన్నత, 6ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. మొత్తం 48కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్నికల నిర్వహణాధికారిగా వ్యవహరించాలన్నారు. కమిటీ నోటిఫికేషన్ విడుదలైందని ,8వ తేదీ ఉదయం 7నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని, ఎన్నికైన వారినుండి ప్రతిపాఠశాలకు చైర్మెన్, వైస్‌చైర్మెన్‌ను ఎన్నిక చేయాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## సహారా ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డవలప్‌మెంట్‌వారు
## బిసి బాలికల హాస్టల్ విద్యార్దులకు దుప్పట్లు పంపిణి



**బుచ్చి ఆగస్టు 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని బిసి బాలికల హాస్టల్‌లో బాలికలకు సహారా ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ వ్యవస్థాపకులు షేక్.యజ్దానిభాషా 130 మంది కి దుప్పట్లు పంపిణి చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ దిలీప్‌కుమార్, ఆత్మకూరు డివిజన్ ఎబిసిడబ్ల్యు శ్రీదేవి హాజరైయ్యారు.ఈ సందర్బంగా ఎంఇఒ దిలీప్‌కుమార్ మాట్లాడుతు సహారా ఎడ్యుకేషనల్ యజ్దాని భాషా పేద విద్యార్దులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం బాలికలు అన్ని పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాదిస్తున్నారని ,ప్రభుత్వం కూడా వారికి అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తుందని దీనిని ప్రతి విద్యార్ది ఉపయోగించుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అదిరోహిం చాలని ఆయన కోరారు. ఈ హాస్టల్‌లో 130 మంది బాలికలు ఉండడం,మంచి ఉత్తీర్ణ సాధించడం అభినందనీయమని వార్డన్ ఏవిఎస్ లక్ష్మీని ఆయన అభినందించారు.అనంతరం ఎబిసిడబ్ల్యు శ్రీదేవి మాట్లాడుతు విద్యార్దులలో మంచి ఫలితాలు సాధించడం కోసం 8వ తరగతి నుండే విద్యార్దులపైన ప్రత్యేక దృష్టిపెట్టి ట్యూటర్లను ఏర్పాటు చేసి 10 వ తరగతిలో ప్రతి విద్యార్ది ర్యాంకులు సాదించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గత సంవత్సరం ఆత్మకూరు డివిజన్ విద్యార్దులు పదో తరగతిలో అద్బుత ఫలితాలు సాధించారని అమె వివరించారు. బుచ్చిరెడ్డిపాళెంలో బిసి హాస్టల్స్ అన్ని ఉత్తమ ఫలితాలు సాదిస్తున్నాయని, ఇక్కడ విద్యార్దులను ప్రోత్సహిస్తు సహారా ఎడ్యుకేషనల్ వారు ఇస్తున్న ప్రోత్సహం అభినందనీయమి అన్నారు.ఈ సందర్బంగా ఆమె వార్డన్ లక్ష్మీని అభినందించారు.ఈ సందర్బంగా విద్యార్దినులందరికి దుప్పట్లు పంపిణి చేశారు.సహారా ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ వ్యవస్దాపకులు యజ్దాని భాషా మాట్లాడుతు దివంగత పుచ్చలపల్లి రాధాకృష్ణారెడ్డి వర్దంతి సందర్బంగా ఆయన కుమా రుడు పుచలపల్లి సతీష్‌కుమార్‌రెడ్డి దుప్పట్లు కి దాతృత్వం వహించారని ఆయన తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో నాయబ్‌బాషా,రంతుల్లా తదితరులు పాల్గోన్నారు.

## రెంటాల రాఘవేంద్రరావుకు డాక్టరేట్ ప్రదానం



**కావలి రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త** : విక్రమ సింహపురి యూనివర్శిటీ కళాశాల కావలి సెంటర్ నందు కామర్స్ డిపార్ట్‌మెంట్ రీసెర్చ్ స్కాలర్ రెంటాల రాఘవేంద్రరావుకు డాక్టరేట్ లభించింది. కామర్స్ విభాగాధిపతి ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఫైనాన్షియల్ ఫెర్ఫార్మెన్స్ ఆఫ్ సెలెక్టెడ్ పబ్లిక్ బ్యాంక్స్, ప్రైవేట్ బ్యాంక్స్ ఇన్ ఇండియా ఎ కంపారిటివ్ స్టడీ అనే అంశంపై రాఘవేంద్రరావు పరిశోధన చేశారు. ఈ పరిశోధనలో భాగంగా మూడు పబ్లిక్ బ్యాంకులను, మూడు ప్రైవేట్ బ్యాంకులను ఎంపిక చేసుకుని వాటి సేవలను, సమర్ధనీయతను వివిధ కోణాల నుంచి విశదీకరించారు. తన పరిశోధన వల్ల ప్రైవేట్ బ్యాంకులు పబ్లిక్ బ్యాంకులు కంటే అనేక విషయాలలో సమర్ధవంతంగా వున్నాయని తేలిందని తెలియజేశారు. పబ్లిక్ బ్యాంకులు తమ సమర్ధనీయతను పెంచుకునే విధంగా తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని రాఘవేంద్రరావు తెలిపారు. తన పరిశోధనకు మార్గదర్శకం చూపిన ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. రాఘవేంద్రరావుకు కామర్స్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు, సహ స్కాలర్స్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## కావలి ఎమ్మెల్యే కావ్యను సత్కరించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు



**కావలి రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త** : కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ, అధ్యాపక బృందం మంగళవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి)ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కావ్యకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్బంగా కళాశాలకు సంబంధించి పలు సమస్యలను ప్రిన్సిపాల్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ తెలియజేశారు. సమస్యలు అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కావ్య తెలిపారు.పాలిటెక్నిక్ కళాశాల 2009లో కావలిలో ఏర్పాటుకు అప్పట్లో దారి తీసిన పరిస్థితులను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేసిన కృషి కళాశాల అధ్యాపకులతో గుర్తు చేసుకున్నారు.

## పరిపాలనా దక్షుడు నారా చంద్రబాబు - మేకపాటి



**వింజమూరు,ఆగస్ట్6,ప్రభాతవార్త :** దేశంలోనే అత్యంత వెనుకబడిన రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయగలిగిన పరిపాలనా దక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు జిబికెఆర్ ఎస్టీకాలనీకి వచ్చారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు జిబికెఆర్ ఎస్టీకాలనీలోని రామమందిరానికి పంచలోహ విగ్రహాలను అందించేందుకు హాజరయ్యారు. ఈసందర్బంగా బంగ్లాసెంటర్‌లో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఇక జీవితకాలంలో మరో దఫా ముఖ్యమంత్రి కాలేడని పరిపాలన విధానం తెలియని వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గతంలో తాను వైఎస్ఆర్‌సిపిలో ఉన్నప్పుడు పార్టీలోని కొందరి చెప్పుడు మాటలు విని తన గ్రాఫ్ బాగా లేదంటూ అవహేళనగా మాట్లాడి తనను ఎంతో మానసిక క్షోభకు గురిచేశాడన్నారు.జగన్మోహన్‌రెడ్డి గ్రాఫ్‌బాగాలేకనే మొన్నటి ఎన్నికల్లో 11సీట్లకు పరిమితమయ్యాడన్నారు. రాష్ట్రప్రజలు, ఓటర్లు విజ్ఞులని, ఏ ప్రభుత్వ పాలనలో మంచి జరుగుతుందో గ్రహించి తీర్పునిస్తారన్న విషయాన్ని జగన్మోహన్‌రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేష్టల వలన దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పేరు తుడుచుపెట్టుకొని పోయేలా చేశాడన్నారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వాడు, చిన్నానను వెనుకేసుకువచ్చిన పెద్దమనిషి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గత ప్రభు త్వంలో ఎన్నడూ జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేలతో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. సుమారు 20సంవత్సరాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖల అభివృద్ధిని నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బటన్ నొక్కడం ద్వారా 3రూపాయలు లబ్ధిదారులకు వెళితే 7రూ పాయలు జగన్‌కి వెళ్ళేవన్నారు. ఉమ్మడి కూటమికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథంపట్టి 164 స్థానాలు ఇచ్చి రికార్డు సృష్టించారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పా రన్నారు. అయినా జగన్‌లో ఏమాత్రం మార్పు రాకుండా రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పేందుకు రకరకాల కుయుక్తులు పున్నుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా అధికారులతో , ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో ముందుకు వెళుతున్నారన్నారు. తాను ఎన్నికలకు 6నెలల ముందే టిడిపిలో చేరి పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపుకు మాజీ ఎమ్మెల్యేలైన కంభం విజయ రా మిరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మన్నేటి వెంకటరెడ్డిలతో కలసి కృషి చేశామన్నారు. యువకుడైన సురేష్ నియోజ కవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ , నాయకులు వేణు, పాములపాటి మాల్యాద్రి, చల్లా మాల్యాద్రి, నీలం పెరుమాళ్ళు, చేబ్రోలు వసంతరావ్, షేక్ రఫి, పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ శ్రావణ్‌కుమార్‌ని కలిసిన సిరాజ్ మొగల్



**కావలి రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త** కావలి తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.శ్రావణ్‌కుమార్‌ను మంగళవారం కావలి డివిజన్ రెవెన్యూ రిటైరీల సంఘం అధ్యక్షులు, నెల్లూరు రిటైర్డ్ రెవెన్యూ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు యం .సిరాజ్ మొఘల్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకె అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా కావలి రెవెన్యూ రిటైర్డ్ అసోసియేషన్‌కు, రెవెన్యూ పెన్షనర్లతో పాటు ఇతర పెన్షనర్లకు అండగా వుంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకరిస్తానని తహశీల్దార్ పి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. పెన్షనర్లు తనను ఎప్పుడైనా కలవవచ్చని తెలిపారు.అనంతరం తహశీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు తమ సంఘాల తరపున సిరాజ్ మొగల్ ధన్యవాదాలు తెలిపారు.

## కావలి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక మంగళగౌరీ వ్రతాలు



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** కావలి పట్టణ కన్యకా పరమేశ్వరి వారి వీధిలో వేంచేసి వున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం శ్రావణమాసం సందర్భాన్ని పురస్కరించుకుని మహిళలు సామూహికంగా మంగళగౌరీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి సుబ్బు స్వామి మహిళల చేత మంగళగౌరీ వ్రతాలు చేయించారు. మహిళలు భక్తి పారవశ్యంతో ఈ వ్రతాలు చేశారు. మంగళవారం శ్రావణమాసం వల్ల విశేష పూజలు నిర్వహించారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని తరించారు. ఆలయ కమిటీ బాధ్యులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. భక్తులకు తీర్ధప్రసాద వినియోగం చేశారు.

## పోలేరమ్మ పొంగళ్ల వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** కావలి పట్టణంలో 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ పోలేరమ్మ ఆలయంలో జరిగిన పొంగళ్ల వేడుకలలో మంగళవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. టిడిపి నేత తాతా వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్యకు ఘనస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్నారు. కావలి నియోజకవర్గ ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు వుండాలని ఎమ్మెల్యే ప్రార్ధించారు. ఆయన వెంట కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, పోతుగంటి అలేఖ్య, జనసేన నేత మన్నేపల్లి రుషికేష్, స్థానిక వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కావలి శివాలయంలో పార్వతి అమ్మవారికి ఖడ్గ మాల, కుంకుమ పూజ



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో (కావలి శివాలయం) శ్రావణమాసం సందర్భంగా ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ ఆధ్వర్యంలో మంగళవారం 150 మంది మహిళలు ఊరేగింపుగా పార్వతి అమ్మవారికి సారె కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి పట్టణ పోలేరమ్మ అరుగు వద్ద నుంచి మహిళలు ఊరేగింపుగా అమ్మవారికి సారెను తీసుకొచ్చారు. ఆలయంలో పార్వతి అమ్మవారికి ఖడ్గ మాల, కుంకుమ పూజలు మహిళలు సామూహికంగా నిర్వహించారు.కావలి శివాలయం అర్చకులు శశిధర్‌గురుకుల్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు దర్శించి తరించారు.

## పేద ప్రజల కోసం చివరి వరకు పరితపించిన ప్రజాగాయకుడు 'గద్దర్'



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** పేద ప్రజల అభ్యున్నతి కోసం తన పాట, ఆటలతో చివరి వరకు పరితపించిన ప్రజాగాయకుడు గద్దర్ అని పలువురు వక్తలు కొనియాడారు. కావలి పట్టణ ఏరియా వైద్యశాల వద్ద ప్రజాగాయకుడు గద్దర్ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలోని దేవరకొండ శ్రీనివాసులు, యం.వి.సిద్దు, ఆలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రజల కోసమే జీవించి పరితపించారన్నారు. బడుగు, బలహీనవర్గాల కోసం, అట్టడుగు వర్గాల కోసం, దగాపడ్డ వారి కోసం తన మాట, పాటలతో చైతన్యం తెచ్చారన్నారు. వారిలో ధైర్యాన్ని నింపారన్నారు. గద్దరన్న చివరి శ్వాస వరకు పేద ప్రజల వైపు నిలబడి పెత్తందారుల ఆటకట్టించి తన గొంతుకతో పాట అనే ఆయుధంతో పోరాటం చేసిన ప్రజాగాయకుడు గద్దర్ అన్నారు. గుండెల్లో తుపాకి తూటా దిగినా లెక్కచేయకుండా పేద ప్రజల కోసం తన పాటను ఆపని గాయకుడు గద్దర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి, శ్రీధర్‌రెడ్డి, జనసేన కావలి రూరల్ అధ్యక్షుడు తిరుపతిస్వామి, కాపు నేతలు సాదు శ్రీధర్, విద్యార్థి నాయకులు విజయ్, చక్రి, చేవూరి నాయబ్, పుల్లయ్య, మనోజ్, మల్లికార్జునయాదవ్, సాయి, విష్ణు, గద్దర్ అభిమానులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయి



**బుచ్చి ఆగస్టు 6 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి అంగన్‌వాడీ స్కూల్ నందు తల్లిపాల వారోత్సవాలు కోలహలంగా నిర్వహిం చారు .ఈకార్యక్రమాం సూపర్‌వైజర్ ఉమా ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సిడిపిఒ జ్యోతి సూచనల మేరకు ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు కోలహలంగా నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి తల్లి అంగన్‌వాడీ కార్యకర్తల సలహాలు ,సూచనలు తప్పకుండా తీసుకోవాలని ఆమె సూచించారు.ప్రతి తల్లి తమ బిడ్డకు ముర్రుపాలు తప్పక ఇవ్వాలని సూచించారు. తద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. బిడ్డలకు పాలు ఇవ్వడం ద్వారా తల్లులు కూడా ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు శేషమ్మ, ప్రభావతి, పద్మ, సుజాత, అమరసేన, ఎంఎస్‌కెఎస్‌లు సుప్రజ, దిప్తి ,తల్లు ,గర్బవతులు పాల్గొన్నారు.

## మర్రిపాడు నూతన తహసిల్దార్ స్వప్న



**మర్రిపాడు,ఆగస్ట్6,ప్రభాతవార్త :** మర్రిపాడు మండల నూతన తహసిల్దార్‌గా జె.స్వప్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను సూళ్ళూరుపేట ఆర్‌డిఒ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తు కలెక్టర్ ఆదేశాల మేరకు మర్రిపాడు నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించా మన్నారు. ఈసందర్బంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## తహసిల్దారును కలిసిన సొసైటీ అధ్యక్షులు



**చేజర్ల ఆగస్టు 6 ప్రభాతవార్త :** చేజర్ల మండలం నూతన తహసిల్దారుగా ఏ.వి రమణారావు బాద్యతలు స్వీకరించడంతో సొసైటీ అద్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.స్దానిక తహసిల్దారు కార్యాల యంలో తహసిల్దారును శాలువతో సన్మానించారు.అనంతరం మండలంలో ఉన్న రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## హౌసింగ్ నిర్మాణాలపై విజిలెన్స్ ఆరా



**కోవూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని చెర్లో గాంధీ సంఘం గిరిజన కాలనీ, నందలగుంట గిరిజన కాలనీ ప్రాంతంలో గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ల ద్వారా నిర్మాణం చేపట్టిన గృహాలను మంగళవారం విజిలెన్స్ క్వాలిటీ బృందం అధికారులు చైతన్య, తదితరులు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ల ద్వారా నిర్మాణం చేపట్టిన ఇళ్లకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయి అనే విషయాలను నిశిత పరిశీలన చేపట్టడం జరిగిందన్నారు. పూర్తయిన నివేదికను వారికి అందజేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట మండల గృహ నిర్మాణ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## నా భార్యను నాకు అప్పగించండి



**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 6,ప్రభాతవార్త:** నా భార్య ఇందిరకు మానసిక పరిస్థితి బాగలేదని,ఆమెకు వైద్యం తప్పనసరి అవసరమ ని,నా ఇంటి నుండి నాభార్య అక్క,కుమారులు తీసుకెళ్లారని వారి వద్ద నుండి నాకు అప్పగిస్తే నేను నా భార్యకు వైద్య పరీక్షలు చేయించుకొంటానని ఆత్మకూరు పోలీసులని నెల్లూరు నగర వేదయపాలెంకు చెందిన నిలిశెట్టి లక్ష్మణరావు వేడుకున్నారు.మంగళవారం నెల్లూరు కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయులు సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.మా దాంపత్య జీవితంలో పిల్లలు కలగలేదన్న విషయం తప్ప మాకు ఎటువంటి సమస్యలు లేవని తెలిపారు.నా భార్య మానసికస్థితిని దెబ్బతీస్తూ ఆమెను ప్రలోభపెట్టి నగలతో పాటు ఆత్మకూరు కు తీసుకెళ్లారని ఆరోపించారు.గత 5 నెలలుగా చికిత్స అందక నిస్సహాయంగా ఉంచారని చెప్పారు.ఆమెకు వైద్యం చేయకపోతే ఆరోగ్యము మరింత క్షీణిస్తుందని వివరించారు.నా భార్యను బెదిరించినట్లు కూడా తెలిపారు,గతంలో ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించలేదని పేర్కొన్నారు.ఇకనైనా నా భార్య అక్క,వారి కుమారుని నుండి నా భార్యను విడిపించి నాకు అప్పజెప్పాలని కోరారు.లేకుంటే న్యాయ పోరాటం చేస్తానని తెలిపారు.

## శిశువుకు తల్లిపాలె ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం



**నెల్లూరు వైద్యం,ఆగష్టు 6,ప్రభాత వార్త :** నవజాత శిశువులకు తల్లి పాలు అమృతతు ల్యమైనవి ని,ప్రకృతి ప్రసాదించిన అత్యుతమ్మ పౌష్టికాహారం తల్లిపాలేనని జిల్లా ఇమ్మునైజేషన్ అధికారిణి డా.ఉమా మహేశ్వరిఅన్నారు.మంగళవారం ,పొదలకూరు రోడ్డు సెంటర్,జే. వి.యర్ కాలనీ యు.పి.హెచ్.సి నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిస్టిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డా.ఉమామహేశ్వరి మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలే ముద్దని,డబ్బా పాలు వద్దు అని తెలిపారు.తల్లిపాల విశిష్టత తెలిపేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని,పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలురకాల అనారోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు.బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని తెలియజేశారు.యూ.పీ.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డా.కుసుమ కిరణ్ మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు టీకా అని,పుట్టిన గంటలోపు ముర్రిపాలు అందిం చాలని,పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డ అనుబంధాన్ని పెంచుతుందని,తల్లిపాలు బిడ్డకు ఒకే ఒక జీవనాధారం అని,తల్లిపాలకు లేదు ఎటువంటి ప్రత్యామ్నాయమని ప్రతి బిడ్డకు తల్లిపాలు అందేలా చేయడమే మన సంకల్పం అన్నారు.అనంతరం ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఏర్పాటు చేసిన తల్లి బిడ్డకు పౌష్టికాహారమును అందించారు.ఈ కార్యక్రమంలో యూ.పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రీనా భారతి,కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు జయలక్ష్మి,రమణి,పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్,గోరంట్ల శేషయ్య,కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు,రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్,విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా,సభ్యులు శ్రీధర్ రావు,శంకర్రావు,రమేష్ ఏఎన్ఎం,జిఎన్ఎమ్ ఆశలు పాల్గొన్నారు.

## చరిత్ర తెలిపే ఫోటో ఎగ్జిబిషన్





**నెల్లూరు అర్బన్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దేశభక్తి పెం పొందించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. భారత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక దర్గామిట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ స్వాతంత్ర్య సమర యోధుల జీవిత విశేషాలు, జాతీయ జెండా చరిత్ర,తెలిపే ఫోటో ఎగ్జిబిషేన్‌ను సమాచారశాఖ, విద్యాశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో దేశభక్తిని, స్ఫూర్తిని నింపేలా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌కు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. విద్యార్థులందరూ ఆసక్తిగా తిలకించి పలు విషయాలు తెలుసుకున్నారు. త్రివర్ణ పతాకం చరిత్ర, ఔన్నత్యం, దేశం కోసం ప్రాణాలు విడిచిన సమరయోధుల జీవితచరిత్రను విద్యార్థులకు అర్థమయ్యేలా ఫోటోలతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఇఒ రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా వుందన్నారు. జాతీయ పతాకం రూపకల్పన విశేషాలు, జాతీయ నాయకుల గురించి విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించినట్లు డిఇవో తెలిపారు. పిఐబి క్షేత్ర ప్రచార అధికారి నాగసాయిసూరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలోని ఘట్టాను, జాతీయ జెండా ఏ విధంగా రూపుదిద్దుకుంది. పరిణామక్రమం వంటి అనేక విషయాలను విద్యార్థులకు సూక్ష్మంగా అర్థమయ్యేలా ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా సమాచార పౌర సంబంధాల డిప్యూటీ డైరెక్టర్ కె. సదారావు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చారని, ఆ మేరకు దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల జీవిత విశేషాలు తెలిపే ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పిల్లలకు ఎంతో విజ్ఞానవంతంగా, దేశ భక్తి పెంపొందేలా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. డిఈఓ ప్రసన్న లక్ష్మి,హైస్కూల్ హెచ్ఎం పివికృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటి ఎన్నికలపై సమావేశం నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారి



**ఉదయగిరి,ఆగష్టు 6,ప్రభాతవార్త :** ఈ రోజు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీ తోట శ్రీనివాసులు గారు 8వ తేదీన జరగబోవు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలపై,మనబడి మన భవిష్యత్తు పనులపై,డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం నిర్వాహణపై అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధోనాపోధ్యాయులతో స్థానిక స్త్రీ శక్తి భవన్ నందు సమావేశం నిర్వ హించారు.ఈ సందర్బంగా మండల విద్యాశాఖ అధికారి వారు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించి చైర్మన్ మరియు వైస్ చైర్మన్, సభ్యులను ఎన్నుకోవాలని,ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నియమ నిబంధన ప్రకారం జరిగే విధంగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని,ఎన్నికల అనంతరం పాఠశాల చైర్మన్,వైస్ చైర్మన్,సభ్యుల వివరాలను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయమనకు తెలియ జేయవలెనని,ఏదైనా సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొని రావాలని ప్రధానోపాధ్యాయులకు తెలియ జేశారు.మధ్యహ్నాం బడి భోజనమును మెనూ ప్రకారమ్‌కూరలలో విద్యార్థుల సంఖ్యను బట్టిపప్పులు,నూ నెలు కూరగాయలు వేసేవిధంగా చూడాలని తెలియజేశారు.ఎంఈఓ తో పాటు ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం : ఎన్నికల అధికారి లెనినా



**వలేటివారిపాలెం ఆగస్టు 6, ప్రభాతవార్త :** స్కూలు మేనేజమెంటు కమిటీ ఎన్నికలలో తల్లిదండ్రులు మినహా ఇతర బంధువులకు ఓటు హక్కు లేదని నలదలపూరు ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం.లెనినా మంగళవారం తెలిపారు. ఈ నెల 8న ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని ఆమె తెలిపారు.ఈ మేరకు ఎన్నికల షెడ్యూలును 1వ తేదీ ప్రకటించామని ఓటర్ల జాబితా మేరకు తల్లిదండ్రులకు ఆహ్వాన లేఖలు పంపామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చలంచర్ల రమణమూర్తి, సునీత తదితరులు ఉన్నారు.

## ఉపాది మేట్‌ను మార్చకండి



**అనంతసాగరం, ఆగస్ట్6, ప్రభాతవార్త :** అనంతసాగరం మండలం సోమశిలలోని జాతీయ ఉపాది హామీ మేటుగా బైనబోయిన భాస్కర్ కావాలని మాజీ సర్పంచ్ , టిడిపి నాయకులు ఉప్పల విజయ్‌కుమార్, సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్యకు సోమశిల ఉపాది హామీ కూలీలు విన్నవించారు. తమకు భాస్కర్ ఉపాది మేటగా విధుల్లోకి వచ్చినప్పటి నుంచి ఉపాది పనులు కల్పిస్తూ కూలీలు మన్ననలు పొందారని అటువంటి వ్యక్తి మేటుగా కావాలని ఉపాది కూలీలు కోరారు. భాస్కర్ స్థానంలో మరో వ్యక్తిని నియమిస్తున్నారని తమకు తెలిసిందని కూలీలు పేర్కొనానన్రు. ఉపాది పనులు ప్రారంభించి తమకు పనులు కల్పించలేదని, భాస్కర్ వచ్చిన తర్వాత సోమశిల గ్రామంలో ఉపాది హామీ పనులకు మస్టర్లు, కొలతల ప్రకారమే పోస్టాఫీసులో నగదు జమవుతుందన్నారు. కావున తమకు భాస్కర్‌నే ఉంచాలని వారు కోరారు.

## 98.7శాతం పించన్లు పంపిణీ



**వలేటివారిపాలెం ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు బడేవారిపాలెం, నేకునాంపురం గ్రామాల్లో 852మందికి గానూ 841మందికి సామాజిక పించన్ల లబ్ధిదారులు ఉన్నారు.ఇందులో 98.7శాతం మంది లబ్ధిదారులకు సుమారు రూ.35లక్షలకి పైగా పించన్ల సొమ్ము అందచేసినట్లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి ఎం.మాధవి తెలిపారు. మంగళవారం ఆమె బడేవారిపాలెం సచివాలయ ఆవరణలో పాత్రికేయులతో మాట్లాడుతూ బడేవారిపాలెంలో 306 మందికిగా నూ 301మందికి, నేకునాంపురంలో 546మందికిగానూ 540మందికి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే ఈ నెల నగదు అందచేసినట్లు ఆమె వివరించారు.మిగిలిన 11మంది ముగ్గురు మృతులని మిగిలిన వారు ప్రస్తుతానికి తాత్కాలికంగా అందుబాటులో లేరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళాపోలీస్ మృధులతోపాటు పలువురు ఉన్నారు.

## దూర విద్యావిధానానికి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతసాగరం, ఆగస్ట్6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎస్ఆర్ అండ్‌బి జూనియర్ కాలేజీలో ఓపెన్ ఇంటర్మీడియట్ , 10వ తరగతికి దరఖాస్తు చేస్తుకోవాలని మండల విద్యాధికారులు జానకిరామ్, కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోఆర్డినేటర్ జిలానీలు తెలిపారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయం కాన్ఫరెన్స హాల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ 14,15 సంవత్సరాలు నిండిన వారు బడి మధ్యలో మానేసిన వారు , ఎస్ఎస్‌సి ఫెయిల్ అయిన వారికి చదవడం, వ్రాయడం వచ్చిన వారికి దూరవిద్యావిధానంలో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతి కి రిజిస్ట్రేషన్ ఫీజు వందరూపాయలు, అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి పురుషులకు 1300, ఎస్సీ,ఎస్టీ, బిసిలకు 900రూపాయలు చెల్లించాలన్నారు. ఇంటర్‌కు రిజిస్ట్రేషన్ ఫీజు 200, జనరల్‌కేటగిరిలకు 1400రూపాయలు, ఎస్సీ,ఎస్టీ, బిసి,లకు 1100రూపాయలు ఫీజు చెల్లించాలన్నారు. ఇంటర్‌కు 15సంవత్సరాలు నిండిన మహిళలు, పురుషులు, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్‌లు, ట్రైన్స్ జెండర్లు, దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఇంటర్, 10వ తరగతి వారు ఈనెలాఖరులోదరఖాస్తు చేసుకోవాలనానన్రు. వివరాలకు 9441206811 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# వేరుశనగలో సమగ్ర సస్యరక్షణ యాజమాన్యంపై శిక్షణ

**ఉలవపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త :** కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి.ప్రసాద్‌బాబు, కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సంచాలకులు అనసూయ ఆధ్వర్యంలో ఉలవపాడు మండలంలో అలగాయపాలెం, టెంకాయచెట్లపాలెం గ్రామ వేరుశనగ రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ కింద సామూహిక ప్రధమ శ్రేణి ప్రదర్శనా క్షేత్రాల నిర్వహణలో భాగంగా సమగ్ర పోషకాల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని, రోగనిర్ధారణ సందర్శనలను చేపట్టడం జరిగింది. సీనియర్ శాస్త్రవేత్త జి.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ వేరుశనగ ప్రస్తుతం పూత మైర్యూ వూడలు దిగే దశలో ఉందని, ఈ దశలో అందరూ రైతులు ఎకరాకు 200 కిలోల జిప్సం ఎరువును చల్లుకొని భూమిలో కలుపుకోవడం ద్వారా పూడలకు కావాల్సిన కాల్షియం, నూనె పెరగడానికి కావాల్సిన సల్ఫర్ అందుబాటులోకి వచ్చి అధిక కాయ దిగుబడి తీసుకోవచ్చని తెలిపారు. అలాగే రైతులతో కలిసి పొలాలను సందర్శించడం జరిగింది. ఇందులో ప్రస్తుతం కాండం కుళ్ళు తెలుగు, మచ్చ తెగులు గమణించడం జరిగింది. కాండం కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి మరియు సూడోమోనాస్ జీవ శిలీంద్ర



నాసినులను ఎకరాకు 2 కిలోల చొప్పున 100 కిలోల పేడ ఎరువులో కలుపుకొని 15 రోజులు మగ్గబెట్టి పొలంలో సమానంగా ఆఖరు దుక్కిలో వేసుకోవాలని తెలిపారు. అలాగే మచ్చ తెగుళ్ళ నివారణకు ఎకరాకు హెక్సాకొనజోల్ 400 మి.లీ లేదా టేబుకొనజోల్ మందును ఎకరాకు 200 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే బంతి పంటలో వేరుకుళ్ళు తెగులు గమణించడం జరిగిందని, దీని నివారణకు లీటరు నీటికి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు కలపుకొని మొక్క మొదళ్ళలో పోసుకోవాలని సూచించారు.



ఏడీఏ అనసూయ మాట్లాడుతూ అందరూ ఈ పంట నమోదు చేపించుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం దొరికే వేపకాయలతో వేపకషాయం తయారీ విధానంపై విధాన ద్రపర్శన నిర్వహించి వాడే విధానాన్ని మరియు ప్రకృతి వ్యవసాయంలో చీడపీడల నివారణ మార్గాలను రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ, మండల వ్యవసాయాధికారి బి.తిరుమల జ్యోతి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్.వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరువతో జంగిల్ క్లియరెన్స్

**కందుకూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త :** పట్టణంలోని రామతీర్థం జలాశయం నీటి నిల్వ చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కరకట్టపై మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం జంగిల్ క్లియరెన్స్ నిర్వహించారు. కందుకూరు పట్టణంలో వేలాది మందికి దాహార్తి తీరుస్తున్న ట్యాంక్ కట్ట పూర్తిగా చిల్లచెట్లతో నిండిపోయి ఉంది. కనీసం నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉండేది. కొద్ది రోజుల క్రితం ఈ ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అక్కడి పరిసరాలను చూసి ఆశ్చర్యపోయారు. వెంటనే జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. దీంతో మున్సిపల్ అధికారులు మంగళవారం జేసీబీతో పిచ్చి చెట్లను పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం స్టోరేజ్ ట్యాంక్ కట్ట చుట్టూ అపరిశుభ్రత



వాతావరణం తొలగిపోయింది. సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేను పట్టణ ప్రజలు అభినందించారు. స్వచ్ఛమైన, సురక్షితమైన



తాగునీరు అందించడమే ఏకైక లక్ష్యంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 51 పాఠశాలలకు ఎన్నికలకు సన్నాహాలు

**వలేటివారిపాలెం ఆగష్టు 6, ప్రభాతవార్త :** మండలంలోని 51 ప్రభుత్వ పాఠశాలలకు స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఆయా పాఠశాలల హెడ్మాష్టర్లు సన్నాహాలు చేస్తున్నారు.ఇందుకోసం ఈ నెల 8వ తేదీ ఉదయం 7గం॥లనుంచి మధాహ్నం 1గం॥వరకు ఆయా పాఠశాలల ఆవరణలో ఎన్నికలు నిర్వహిస్తారు.ఇందుకు సంబందించిన షెడ్యూల్‌ను ఈ నెల 1నే విడుదల చేశారు.ఓటర్ల జాబితా సిద్ధం చేశారు.విద్యార్థుల తల్లి లేదా తండ్రికి మాత్రమే ఓటు హక్కు గలిగి ఉంటారు.తల్లులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రతి తరగతికి ముగురు సభ్యులను ఎంపికచేయాల్సి ఉంది.ఎంపికైన సభ్యుల నుంచి చైర్మన్,వైస్ చైర్మన్‌లను ఎంపిక చేస్తారు.మిగిలినవారు కమిటీసభ్యులుగా వ్యవహరిస్తారు. మండలంలోని 45ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలు,4ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూరిబావిద్యాలయం,మరోక మోడల్ స్కూలు ఉన్నాయి.ఇందు నిమిత్తం ఓటింగుకు హాజరుకావల్సిందిగా పోకూరు హెచ్‌ఎం రవీంద్ర,వలేటివారిపాలెం హెచ్‌ఎం కమలకుమార్‌లు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన లేఖలు పంపుతునాన్నరు.ఈ సందర్భంగా కమలకుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో 3నుంచి 10వరకు 8తరగతులు ఉన్నాయన్నారు.ఇందులో 399 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఓటింగులో పాల్గొనాల్సి ఉందని తెలిపారు. ఒక్కొక్క తరగతిలో ముగ్గురు చొప్పున సభ్యులను 24మంది సభ్యులను ఎంపికచేయనున్నట్లు తెలిపారు.ఇందులో సామాజిక రిజర్వేషన్‌లు తప్పనిసరిగా పాటించనున్నట్లు తెలిపారు. హెచ్ రవీంద్ర మాట్లాడుతూ పోకూరు పాఠశాలలో 138మంది తల్లిదండ్రులకు ఆహ్వానలేఖలు అందచేస్తున్న ట్లు తెలిపారు.ఇందుకు సహకరించాలని తల్లిదండ్రులకు నిర్వహకులు విజ్ఞప్తిచేస్తున్నారు.



# పోకూరులో తల్లిపాలవారోత్సవాలు

**వలేటివారిపాలెం ఆగష్టు 6, ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డలకు ఎంతో శ్రేష్ఠమని వలేటివారిపాలెం సెక్టార్-1 సూపర్‌వైజర్ రుబీనా తల్లులకు సూచించారు. ఇందులో బిడ్డలకు అవసరమైన విటమినులు పుష్టిగా ఉంటాయన్నారు.ఈ నెల 1నుంచి జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల్లో బాగంగా సోమవారం పోకూరులో తల్లిపాలవారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టార్‌వైజ్ సిబ్బందితోపాటు పలువురు తల్లులు,గర్భవతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబ్బాపాలను త్రావించడం వలన కలిగే అనర్థాలను వివరించారు.ఉజ్వల భవిష్యత్ కలిగిన తమ బిడ్డలకు ప్రాథమిక దశలోనే మంచి బలవర్ధకమైన తల్లిపాలును త్రావించాల్సిన ఆవశ్యతను గుర్తించాలని ఆమె తల్లులకు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సరస్వతితోపాటు పలువురు ఉన్నారు.

